# దేవుని రాజ్యం విస్తరిస్తూనే ఉంటుంది

## ఇప్పుడు మరియు చరిత్ర అంతటా దేవుని రాజ్యం ఎలా విస్తరిస్తుందో యేసు ప్రభువు వివరించాడు.

**ప్రార్థన :** "ప్రియ ప్రభువా, నీ వాక్యాన్ని తమ స్నేహితుల హృదయాలలో చల్లడానికి దయచేసి ఈ పిల్లలకు సహాయం చేయండి. మీ వాక్యం విత్తనంలాగ మొలకెత్తి స్థిరంగా వేరుతన్ని ఎదిగి వారి హృదయాలలో ఫలించేలాగ ఆశీర్వదించండి."

పిల్లల వయసుకు మరియు ఆత్మీయ అవసరాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి లేదా ఎవరైనా పెద్దవారు యేసు చెప్పిన వివిధ నేలలను గూర్చిన కథను **మత్తయి 13:3-9** మరియు **18-23** ఆధారంగా చెప్పాలి.



**వివిధ రకాల మనుషులు దేవుని సువార్తను విన్నప్పుడు ఏం జరుగుతుందో వివరించండి :**

- తరతరాలుగా దేవుని రాజ్యం ఏవిధంగా అభివృద్ధి చెందిందో ఈ కథ వివరిస్తుంది.
- కొంతమంది యేసు మాటలను అంగీకరిస్తారు. మరికొంతమంది తిరస్కరిస్తారు.
- సాతాను దేవుని బిడ్డలపై దాడిచేస్తాడు. కాని దేవుని వాక్యం స్థిరంగా వ్యాపిస్తుంది, మరియు అతి త్వరలో ప్రపంచంలోని అన్ని జనాంగాలలో వేరుతన్ని స్థిరంగా నిలుస్తుంది.

**పిల్లలను ఈ ప్రశ్నలడగండి :**



- మూడు రకాల నేలలు మంచివి కాదని తెలుస్తుంది. వాటిలో లోపమేమిటి?
- విత్తనాలు ఎక్కడ వేరుతన్ని స్థిరంగా అభివృద్ధిచెంది ఫలిస్తాయి?
- దేవుని రాజ్యాన్ని గూర్చిన సువార్త ఏ విధంగా విత్తనాన్ని పోలి ఉంది?
- విత్తనం మంచి నేలలో పడ్డప్పుడు ఏం జరుగుతుంది?
- ఎటువంటి వారు సారములేని నేలను పోలిన వారు?
- ప్రజలు సువార్తను విని దానిని నమ్మినప్పుడు ఏంజరుగుతుంది?

**నాలుగు రకాల నేలలను గూర్చిన కథను నాటికగా ప్రదర్శించండి**

- ఆరాధన నాయకున్ని కలిసి పిల్లలు నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.
- మీరు బోధించే సమయంలో పిల్లలు నాటికను సిద్ధం చేసుకోనడానికి సహాయం చేయండి.
- పెద్ద పిల్లలు నాటికను ప్రదర్శించడంలో చిన్న పిల్లలకు సహాయపడాలి.
- **పెద్ద పిల్లలు లేదా పెద్దవారు** క్రింది పాత్రలు ధరించాలి.

  **కథకుడు:** కథను సంక్షిప్తంగా చెప్పి ఎవరెవరు ఏం చేయాలో జ్ఞాపకం చేయాలి.

  **రైతు:** కొన్ని విత్తనాలను సిద్ధపర్చుకోవాలి. లేదా చిన్న చిన్న రాళ్ళను విత్తనాలుగా వాడవచ్చు.

  **ముళ్ళపొదలు**

- **చిన్న పిల్లలు** క్రింది పాత్రలు ధరించాలి. పక్షులు, గోధుమ మొక్కలు, అణచవేయబడిన మొక్కలు.

**కథకుడు:** మత్తయి 13:3–9 లోని కథ యొక్క మొదటి భాగం చెప్పాలి. తర్వాత “విత్తనాలు దారిప్రక్కన పడితే ఏం జరుగుతుందో చూడండి” అనాలి.

**రైతు:** గొప్పెడు విత్తనాలు తీసి చల్లాలి.

**పక్షులు:** విత్తనాలు పడ్డచోటికి, గెంతుతూ వెళ్ళాలి. చేతులను రెక్కలవలె టపటప లాడించాలి. తర్వాత విత్తనాలను ఏరుకొని తిన్నట్టు నటించాలి. (నిజంగా వాటిని నోటిలో పెట్టుకోకూడదు.)

**కథకుడు:** విత్తనాలు రాతినేలను పడితే ఏమవుతుందో చూడండి.

**రైతు:** మరికొన్ని విత్తనాలు చల్లాలి.

**గోధుమ మొక్కలు:** విత్తనాలు పడ్డచోట చేతులు ప్రక్కలకు చాచి నిలబడాలి. తర్వాత కళ్ళుపైకెత్తి వేడిని వెదజల్లే సూర్యుని చూచి ఆవేడికి తాళలేనట్టు చేతులతో కళ్ళు మూసుకొని నెమ్మదిగా కిందికి జారుతూ నేలమీద పడిపోవాలి.

**కథకుడు:** విత్తనాలు ముళ్ళపొదలలో పడితే ఏమౌతుందో చూడండి.

**రైతు:** మరిన్ని విత్తనాలు చల్లాలి.

**అణచివేయబడిన మొక్క:** విత్తనాలు పడిన చోట చేతులు ప్రక్కలకు చాచి నిలబడాలి.

**ముళ్ళపొదలు:** మెల్లిగా పాకుతూ మొక్క వెనుకగా చేరాలి. తర్వాత పెద్దగా దుష్టత్వంతో కూడిన నవ్వు నవ్వుతూ మొక్క గొంతును వేళ్ళతో నులిమి ఊపిరాడకుండా చేయాలి.

**మొక్క:** మీ చేతితో గొంతును పట్టుకొని నాలుక బయటకు వేలాడేసి నేలమీద పడిపోవాలి.

**కథకుడు:** విత్తనాలు మంచి నేలను పడితే ఏమవుతుందో చూద్దామా.

**రైతు:** మరికొన్ని విత్తనాలు చల్లాలి.

**గోధుమ చెట్లు:** విత్తనాలు పడిన చోట చేతులు ఆకాశం వైపు ఎత్తి ధైర్యంగా నిలబడాలి.

**రైతు:** అబ్బా ఈ విత్తనాలు వందరెట్లు ఫలించాయి. ఈ అధిక పంటను బట్టి దేవునికి స్తోత్రాలు.

**కథకుడు:** మత్తయి, 13:18–23 నుండి కథలోని రెండవ భాగం చెప్పాలి.

ఆ తర్వాత ప్రదర్శనలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలుపాలి.

## ప్రశ్నలు

ఒకవేళ పిల్లలు పెద్దల కొరకు నాటికను ప్రదర్శించినట్టయితే మొదటిభాగంలోని ప్రశ్నలను వారు పెద్దల నడగవచ్చు.

మొలకెత్తుతున్న విత్తనం యొక్క పటాన్ని పిల్లలు గీయాలి. ఆరాధన సమయంలో తాము గీసిన పటాలను పెద్దల ముందు ప్రదర్శించి, దేవుని వాక్యం విత్తనం వంటిదనీ, అది మన హృదయంలో వేరుతన్ని స్థిరంగా నాటబడితే మంచి ఫలాలు ఫలిస్తుందనీ చెప్పాలి.

**కవిత:** కీర్తన 1:1–3లోని వాక్యాన్ని ముగ్గురు పిల్లలు ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున కంఠతా చెప్పాలి.

“దుష్టుల ఆలోచన చొప్పున నడువక
పాపుల మార్గమున నిలువక
అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండక

యెహోవా ధర్మశాస్త్రము నందు ఆనందించుచు
దివారాత్రములు దానిని ధ్యానించువాడు ధన్యుడు.
అతడు నీటికాలువల యోరను నాటబడినదై

ఆకువాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలె ఉండును.
అతడు చేయునదంతయు సఫలమగును.





పెద్ద పిల్లలు నాలుగు రకాల నేలలను గూర్చి మరియు అవి సూచించే హృదయాలను గూర్చి కవితలు లేదా పాటలు వ్రాసేలా ప్రోత్సహించండి.

అందరు కలిసి అపొస్తలుల కార్యములు 4:12 ను **కంఠస్థం చేయండి.**

**ప్రార్థన:** ప్రియమైన యేసయ్యా ఇతరులకు నిన్ను గూర్చి చెప్పడం ద్వారా వారి హృదయాలలో నీ రాజ్య సువార్త అనే విత్తనాలు నాటడానికి మాకు సహాయం చేయండి. నీ వాక్యం మా హృదయాలలో వేరుతన్ని స్థిరపడాలని మంచి ఫలాలు ఫలించాలని కోరుకొంటున్నాం.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net